కట్టా శేఖర్‌రెడ్డికి ప్రముఖుల పరామర్శ

జానమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, కుటుంబసభ్యులు

మాడ్గులపల్లి, జనవరి 3: రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ కట్టా శేఖర్‌రెడ్డి మాతృమూర్తి కట్టా జానమ్మ ఇటీవల మృతి చెందారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన సంతాప కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కుటుంబసభ్యులతో హాజరయ్యారు. జానమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఏపీ ప్రభుత్వ సలహాదారు, సీనియర్ జర్నలిస్ట్ దేవులపల్లి అమర్, తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, మాజీ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఉన్నారు.

క్రీడల్లో యువత రాణించాలి : ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ రూరల్ : మైనంపల్లి గ్రామంలో నియోజక వర్గ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండరూరల్, జనవరి 3 : విద్యార్థులు, యువకులు క్రీడల్లో రాణించడం ద్వారా దేవరకొండకు పేరు తేవాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ సూచించారు. బుధవారం మండలంలోని మైనంపల్లి గ్రామంలో నిర్వహించిన కొర్ర రమేశ్‌నాయక్ స్మారక నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఒత్తిడిని జయించగలుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జాన్‌యాదవ్, టీపీసీ సభ్యుడు జాలె నర్సింహారెడ్డి, ఎంపీటీసీ కొర్ర గౌతమీరాంసింగ్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో పూజలు

చందంపేట : మండలంలోని కొదండాపురం గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బాలూనాయక్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట జడ్పీటీసీ అల్లుబెల్లి శోభారాణి , వైస్ ఎంపీపీ ఆర్వపల్లి సరితా నర్సింహ, నాయకులు ఎల్లయ్య, జానపాటి రామలింగం యాదవ్ ఉన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ, జనవరి 3 : అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను బుధవారం పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ భక్తులకు పంపిణీ చేశారు. అక్షింతలను ప్రతి ఇంటికీ అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు రాయపూడి భవానీ, శ్రీనివాస్, గుండా నాగరాజు, భువనగిరి పవన్‌కుమార్, హైమావతి, లావణ్య, అజయ్, భిక్షపతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 3 : నల్లగొండ పట్టణంలో రోడ్డు వెడల్పు పనుల నిమిత్తం గురువారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ఏడీఈ శంకరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బస్టాండ్, అన్నారీకాలనీ, డాక్టర్స్ కాలనీల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రకటన

నా క్లయింటు అయిన పులిదిండి హరినాథ్ బాబా, తండ్రి: వీరాస్వామి, వయసు 52 సం॥, వృత్తి: టైలర్, నివాసం: H.No. 5-106/7, దాసరిగూడెం గ్రామం, నార్కెట్‌పల్లి మండలం, నల్లగొండ జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా, నేను కొనుగోలు చేసినటువంటి ఖాళీ షాప్ యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం. **8065/2019,** దాని యొక్క లింక్ దస్తావేజులు నెం. **1147/2006,** Dated: 10-02-2006 & **180/2012,** Dated: 05-01-2012, SRO-Nalgonda ద్వారా సంక్రమించినవి. ఇట్టి లింక్ దస్తావేజులు ఇంటి నుండి నార్కెట్‌పల్లికు బైక్‌పై వెళుచుండగా మార్గమధ్యలో పోయినవి. ఇట్టి విషయమై నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తూ నమోదు చేసినారు. సదరు ఆస్తి యొక్క వివరాలు కొత్తగా కట్టబడే షాప్ ప్లాట్ నెం. 6, సర్వే నెం. 451/ఎC, విస్తీర్ణం 93.00 Sq.yards = 77.75 Sq.mtrs., ఎల్లారెడ్డిగూడెం, H/o. దాసరిగూడెం గ్రామం, నార్కెట్‌పల్లి మండలం, నల్లగొండ జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 5 ఆఫ్ N.లక్ష్మి, దక్షిణం: 25'.00 వైడ్ రోడ్, తూర్పు: 25'.00 వైడ్ రోడ్, పడమర: నల్లగొండ to నార్కెట్‌పల్లి రోడ్. ఎవ్వరికైనను పై దస్తావేజులు దొరికినచో నా క్లయింటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవరికైనను ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో, తగిన ఆధారాలతో (7) వారం రోజులలో ఈ క్రింద తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

నల్లగొండ, తేది:03-01-2024 సం/- **నాంపల్లి చంద్రశేఖర్**, న్యాయవాది& నోటరీ
ఇంటి నెం. 6-2-439/1, శ్రీనగర్ కాలనీ, నల్లగొండ-508 001, తెలంగాణ,
సెల్: 9440422393.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

FLAT FOR SALE
★ **HAYATHNAGAR:** Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

ఎమ్మెల్యే బీఎల్ఆర్‌కు మార్కెట్ ఉద్యోగుల సన్మానం

మిర్యాలగూడ రూరల్ : అవంతీపురం వ్యవసాయ మార్కెట్ సమావేశ మందిరంలో బుధవారం రాష్ట్ర మార్కెట్ కమిటీ ఉద్యోగులు ఎమ్మెల్యే బత్తిని లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలుక నర్సింహారెడ్డి, కార్యదర్శి ఎండీ. ముకర్రం, జిల్లా అధ్యక్షుడు మధుబాబు, కార్యదర్శి ఉమామహేశ్వర్, మార్కెట్ కార్యదర్శి కె.శ్రీధర్, నల్లగొండ మార్కెట్ కార్యదర్శి నాగేశ్వర్‌రావు, సెక్రెటరీలు గిరిప్రసాద్, సైదులు, శ్రీకాంత్, సుజాత, పురం రవి పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, జనవరి 3 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని పలు వార్డులతో పాటు కడపర్తి, కట్టంగూర్ మండలం ముత్యాలమ్మగూడెం, దుగినవెల్లి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఇనుపాముల, నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆరు గ్యారెంటీల పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంపీపీలు బచ్చుపల్లి శ్రీదేవీగంగాధర్‌రావు, జెల్లా ముత్తి లింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, రమేశ్, తాసీల్దార్ స్వప్న, ప్రసాద్, డీటీ సుకన్య, ఎంపీఓ మహ్మద్ అథర్ పర్వేజ్, ఆర్ఐ కుమార్‌రెడ్డి, ఏపీఓ కడెం రాంమోహన్, ఏపీఎం చౌగోని వినోద, సర్పంచులు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

ప్రజాపాలన నిరంతర ప్రక్రియ

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

దామరచర్ల, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరించే ప్రజా పాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలో కొత్తపేటతండా, కేతావత్‌తండా, వీర్లపాలెం, తాళ్లవీరప్పగూడెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయని, మిగతావి వందరోజుల్లో అమలు చేయనున్నట్లు చెప్పారు. రేషన్ కార్డులు లేకున్నా పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమలో ఎంపీపీ నందిని, ఎంపీడీఓ కృష్ణమూర్తి, తాసీల్దార్ శంకర్‌నాయక్ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

దామరచర్ల : తాళ్లవీరప్పగూడెం గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

తిప్పర్తి : మండల కేంద్రంలోనిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్, ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : దుగినవెల్లిలో ప్రజా పాలన గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీఓ

నిడమనూరు : ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఆర్డీఓ జి. చెన్నయ్య సూచించారు. మండలంలోని వేంపాడు గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభను ఆయన సందర్శించారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగనీయవద్దని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, సర్పంచ్ అర్వ స్వాతీఅశోక్ , అధికారులు పాల్గొన్నారు.

- హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో బుధవారం ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతీ భాస్కర్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.
- నార్కట్‌పల్లి : మండలంలోని దాసరిగూడెం, బి వెల్లెంల, జువ్విగూడెం, నక్కలపల్లి గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీడీఓ యాదగిరి, తాసీల్దార్ పద్మ పాల్గొన్నారు.
- శాలిగౌరారం: మండలంలోని వల్లాల, చిత్తలూర్, బైరవునిబండ గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. శాలిగౌరారం జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీఓ రేఖల లక్ష్మయ్య, సర్పంచులు షేక్ ఇంతియాజ్, మామిడికాయల జయమ్మ, దండ రేణుకాఅశోక్‌రెడ్డి, ఎంపీఓ సుధాకర్, పాల్గొన్నారు.
- మునుగోడు : మండలంలోరావిగూడెం, సోలిపురం, గూడపూర్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.భాస్కర్‌గౌడ్, తాసీల్దార్ నరేందర్, ఏఈఓలు, డీటీ నరేశ్, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, జనవరి 3 : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ కొలను సునీతా వెంకటేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. తాళ్లవెల్లెంల సర్పంచ్ జనగాం రవీందర్‌తోపాటు కొందరు మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, నీటి సరఫరా కావడం లేదని తెలుపడంతో ఏఈపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్వేచ్ఛగా విధులు నిర్వహించాలని మండలాన్ని అభివృద్ధి చేయటానికి అన్ని రకాలుగా సహకారం అందిస్తానని అన్నారు. విద్యుత్ సమస్యపై సభ్యులు ప్రశ్నించగా స్తంభాల మంజూరుకు అవసరమైన నిధులు లేవని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. జడ్పీటీసీ సుంకరి ధనమ్మాయాదగిరి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మర్ల అలివేలూరాంరెడ్డి, ఎంపీడీఓ బీ.లాజర్, తాసీల్దార్ దశరథ, ఎంపీటీసీలు, సర్పంచు, అధికారులు పాల్గొన్నారు.

మోదీ సర్కారును గద్దె దించడమే ఇండియా కూటమి లక్ష్యం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జూలకంటి

రామగిరి, జనవరి 3: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోదీ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ముందు సాగుతామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో బుధవారం నిర్వహించిన సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి మూడోసారి అధికారంలోకి రావాలని కుట్ర చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి డబ్బికార్ మల్లేశ్, నారి ఐలయ్య, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి

నకిరేకల్: సావిత్రీబాయి పూలె చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ వైర్మన్ శ్రీనివాస్

నకిరేకల్, జనవరి 3 : భారత దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే జయంతిని బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో సావిత్రీబాయి పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నకిరేకల్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రసన్నరాజ్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : కట్టంగూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో రజక రిజర్వేషన్ సమితి ఉపాధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

నార్కట్‌పల్లి : మండలంలోని ఎల్లారెడ్డిగూడెం జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం హిమజ సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.

చిట్యాల: మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయం, జడ్పీ ఉన్నత, గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. సీపీఎం ఆధ్వర్యంలో జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేశ్, అరూరి శ్రీను, జడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఐ రవి పాల్గొన్నారు.

మిర్యాలగూడ/దేవరకొండ/హాలియా : భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో నిర్వహించారు. మిర్యాలగూడలోని కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2, మహిళ సాధికారిత విభాగం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టి. వెంకటరమణ, అధ్యాపకులు పాల్గొన్నారు. దేవరకొండ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టి.నర్సింహ్మా, అంకం చంద్రంమౌళి పూలమాల వేసి నివాళులర్పించారు. అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జడ్పీహెచ్ఎస్‌లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

నల్లగొండ రూరల్: నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో బీసీ సంక్షేమ సంఘం, మహిళ, ఉద్యోగ,విద్యార్థి సంఘాల ప్రతినిధులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు పీఏపల్లి మండల సర్వసభ్య సమావేశం

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 3 : మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

నల్లగొండ రూరల్, జనవరి 3 :ఎస్సీ ,ఎస్టీ,బీసీ,జనరల్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైనట్లు తిప్పర్తి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తీగల ఆంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 వరకు దరఖాస్తుకు గడువు ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 11న పరీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. 2023-24 విద్యాసంవత్సరంలో 4 వతరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నిడమనూరు : విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు

నిడమనూరు, జనవరి 3 : మండలంలోని తుమ్మడం, నారమ్మగూడెం, ముకుందాపురం, నిడమనూరు, ఎర్రబెల్లి, ముప్పారం, ఊట్కూరు, రాజన్నగూడెం జిల్లా పరిషత్, కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు బుధవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మెండె వెంకట్, ఎలకపల్లి మహేశ్, కంచర్ల రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు లావూరి వెంకన్న, శంకరయ్య, నాగజ్యోతి, నర్సిరెడ్డి, జానకిరాం యాదవ్ పాల్గొన్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం : మండలంలోని చెన్నాయిపాలెం, నీలాయగూడెం, త్రిపురారం, పెద్దదేవులపల్లి, దుగ్గెపల్లి జడ్పీ హైస్కూల్స్, కేజీబీవీలో కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 250 మంది పదో తరగతి విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవినాయక్, బాబూరావు, సైదిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

తిప్పర్తి: పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ పాశం రాంరెడ్డి

తిప్పర్తి, జనవరి 3 : ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యే శ్రద్ధ వహించి హాజరు శాతం పెంచేలా కృషి చేయాలని తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఎంఈఓ అరుంధతి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, సర్పంచ్ రమేశ్, మండలాధ్యక్షుడు నామిరెడ్డి మహేందర్‌రెడ్డి, హెచ్ఎం నర్సింహనాయక్, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

చిట్యాల, జనవరి 3 : మండలంలోని ఏపూరు,పేరెపల్లి గ్రామాల్లో దివీస్ లేబోరేటరీస్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జయంత్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులు,స్కూల్ బ్యాగ్స్, పాదరక్షలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచులు పాలెం మాధవి, అంతటి వెంకటేశ్, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌చార్జి వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

సబ్ పోస్ట్‌మాస్టర్ చేతివాటంపై పోలీసుల విచారణ



పైలాన్‌కాలనీలోని పోస్ట్ ఆఫీస్‌లో విచారణ చేపడుతున్న సీఐ బీసన్న

నందికొండ, జనవరి 3 : నందికొండ పైలాన్‌కాలనీలోని పోస్టాఫీస్‌లో సబ్ పోస్ట్‌మాస్టర్‌గా పని చేసిన రామకృష్ణ పలువురి ఖాతాల నుంచి కోటిన్నరకు పైగా నగదు మాయం చేసిన ఘటనపై బాధితులు, పోస్టల్ అధికారులు చేసిన ఫిర్యాదులపై నాగార్జునసాగర్ సీఐ బీసన్న బుధవారం విచారణ చేపట్టారు. పోస్టాఫీసును సందర్శించి రికార్డులు, పాస్ పుస్తకాలు పరిశీలించారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న సబ్ పోస్ట్‌మాస్టర్ రంగయ్య, బాధితుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సబ్ పోస్ట్‌మాస్టర్‌గా పని చేసిన రామకృష్ణ ఖాతాదారుల ప్రమేయం లేకుండా వారి ఖాతాల్లోంచి డబ్బులు డ్రా చేసి తన సొంతానికి వాడుకున్నట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. సేవింగ్, ఫిక్సిడ్ డిపాజిట్ ఖాతాల నుంచే కాకుండా కొన్ని ఫేక్ ఖాతాలను తెరిచి నగదును మాయం చేశాడన్నారు. ఈ విషయమై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నట్లు చెప్పారు. రామకృష్ణ రూ.80 లక్షలు వాడుకున్నట్లు పోస్టల్ అధికారులు ఫిర్యాదు ఇచ్చారన్నారు. కానీ సుమారు కోటిన్నరకు పైగా వాడుకున్నట్లు ఖాతాదారులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ విషయమై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు.

కరీంనగర్ టు నర్సరావుపేట బస్సు రద్దు

దామరచర్ల, జనవరి 3 : 25 ఏండ్లుగా నడుస్తున్న కరీంనగర్ – నర్సరావుపేట బస్సు సర్వీసును ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. కరీంనగర్ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సును 1995లో మొదట కరీంనగర్ నుంచి గుంటూరు జిల్లా దాచేపల్లి వరకు నడిపించారు. బస్సు సర్వీస్‌కు మంచి ఆదరణ రావడంతో పిడుగురాళ్ల, నర్సరావుపేట వరకు పొడిగించారు. కరీంనగర్, వరంగల్, సూర్యాపేట, నల్లగొండ, పల్నాడు జిల్లాలను కలుపుతూ వెళ్లే బస్సులో నిత్యం వందలాది మంది ప్రయాణించే వారు. రోజూ ఉదయం 5.30 గంటలకు దామరచర్ల మండల కేంద్రానికి బస్సు వచ్చేది. దాంతో మండల ప్రజలు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సు సర్వీసును వినియోగించుకునే వారు. బస్సు సర్వీసును రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

ఆర్థిక సాయం

రామగిరి, జనవరి 3: నల్లగొండ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యుడు నీలం నాగేశ్వర్‌రావు ఇటీవల మృతి చెందారు. అసోసియేషన్ తరపున బుధవారం వారి కుటుంబ సభ్యులకు సభ్యులు రూ. 36,841 నగదును అందజేశారు.

అధ్యాపకుల రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా వెంకటేశ్వర్లు

వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న అధ్యాపకులు

దేవరకొండ, జనవరి 3 : గెజిటెడ్ అధ్యాపకుల రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అధ్యాపకుడు వెంకటేశ్వర్లు నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం సంఘం నాయకులు ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో వెంకటేశ్వర్లును కళాశాలలో తోటి అధ్యాపకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సాయిలు, శ్రీను, నర్సింహ, నవత, రాజు, శ్రీదేవి, నజర్‌హుస్సేన్, మహేందర్, జయప్రకాశ్‌నారాయణ, పార్థసారథి, అమీనాపర్వీన్ పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

కొండమల్లేపల్లి, జనవరి 3 : మండలకేంద్రంలోని సీతారామ చంద్రమౌళీశ్వర అలయ ఆవరణలోని అయ్యప్ప స్వామి అలయంలో బుధవారం బూడిద కవితా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతను మాలధారులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, భూతరాజు సత్తయ్య, లక్ష్మయ్య, గోపి, చెన్నగోని గణేశ్, జయశంకర్, శ్రీను, అధిక సంఖ్యలో మాలధారులు పాల్గొన్నారు.